

నియోజకవర్గ ముఖచిత్రం
వేమూరు

ఓటర్ల వివరాలు

వేమూరు నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు
1,97,458

పురుషులు **95,587** | స్త్రీలు **1,18,055**



భిన్న వృత్తుల సమాహారం...

బౌద్ధమత పరిశోధనలకు ఆలవాలం

- వేమూరులో విభిన్న వృత్తులవారికి జీవనోపాధి
- భట్టిప్రోలులో చారిత్రక బౌద్ధ స్తూపం
- అమర్తలూరు మండలంలో కొలువైన బాలకోటేశ్వరుడు
- నిమ్మ సాగుతో కర్షకులకు సిరులు

వేమూరు: వేమూరు నియోజక వర్గం గతంలో చేబ్రోలు, చుండూరు, అమర్తలూరు, వేమూరు మండలాలతో విస్తరించి ఉండగా నియోజక వర్గ పునర్విభజన తరువాత చుండూరు, వేమూరు, అమర్తలూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాలతో నియోజకవర్గం రూపు దిద్దుకుంది. పొన్నూరు నియోజక వర్గంలో చేబ్రోలు చేరింది. పునర్విభజనలో దుగ్గిరాల నియోజక వర్గాన్ని తొలగించడంతో వేమూరు నియోజక వర్గంలో కొల్లూరు మండలం చేరింది. రేపల్లె నియోజక వర్గంలో ఉన్న భట్టిప్రోలు మండలం నియోజక వర్గ పునర్విభజన తర్వాత వేమూరు నియోజక వర్గం లోకి చేరింది. వేమూరు నియోజకవర్గానికి పడమర పొన్నూరు నియోజక వర్గం, దక్షిణాన రేపల్లె నియోజక వర్గం, ఉత్తరాన తెనాలి నియోజక వర్గం, తూర్పున కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి.

రాజకీయ పోరు

వేమూరు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ ఒక పార్టీకి పట్టం కట్టలేదు. స్వతంత్ర అభ్యర్థులు కూడా ఇక్కడ విజయం సాధించారు. 1955లో కల్లూరు చంద్రమౌళి(కాంగ్రెస్), 1962లో కల్లూరుచంద్రమౌళి(కాంగ్రెస్), 1067లో యడ్లపల్లి వెంకట్రావు(స్వతంత్ర పార్టీ), 1972లో యడ్లపాటి వెంకట్రావు (స్వతంత్ర పార్టీ), 1978లో యడ్లపాటి వెంకట్రావు (కాంగ్రెస్ పార్టీ), 1983లో నాదెండ్ల భాస్కరరావు (తెలుగు దేశం పార్టీ), 1985లో కొడాలి వీరయ చౌదరి (తెలుగు దేశం), 1989లో ఆలపాటి ధర్మరావు (కాంగ్రెస్ పార్టీ), 1994లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెలుగు దేశం పార్టీ), 2004లో సోమరౌతు సతీష్ పాల్ రాజ్ (కాంగ్రెస్ పార్టీ),2009లో నక్కా ఆనంద్‌బాబు (తెలుగు దేశం పార్టీ), 2014లో నక్కా ఆనంద్‌బాబు (తెలుగు దేశం పార్టీ), 2019లో మేరుగ నాగార్జున (వైఎస్సార్‌సీపీ) అసెంబ్లీ స్థానానికి పోటీచేసి గెలుపొందారు.


భట్టిప్రోలులో బౌద్ధ స్తూపం

నియోజకవర్గం ప్రత్యేకతలు

వేమూరు మండల కేంద్రం రైస్ మిల్లులకు ప్రత్యేకత గాచింది. రైస్ మిల్లులు వల్ల ఎంతో మంది కూలీలకు జీవనోపాధి దొరుకుతుంది.
అంతేకాక కొల్లూరు ఇటుక పరిశ్రమ ప్రత్యేకత గాచింది. లంక గ్రామాల్లో కొన్ని వందల మంది కూలీలకు జీవనోపాధి కల్పించడం జరుగుతోంది. జీవనోపాధి కొరకు ఇతర రాష్ట్రాలు నుంచి ఇక్కడికి కూలీలు వలసలు వస్తుంటారు. ఇటుక రాయి పనులు చేస్తూ ఉపాధి పొందుతారు.


కొల్లూరులో ఇటుక పరిశ్రమ


గోవాడ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బాలకోటేశ్వరుని ఆలయం

నియోజక వర్గం మ్యాప్



భట్టిప్రోలు మండలం..

భట్టిప్రోలు మండలంలో ఉన్న బౌద్ధ స్తూపం ఎంతో ప్రచీన కాలం నాటిది. దీనిపై ఎందరో పరిశోధకులు పరిశోధనలు చేసి దానికి ఎంతో విశిష్టత ఉందని నిర్ధారించారు. ఎంతో మంది బౌద్ధ ప్రముఖులు ఇక్కడికి వస్తుంటారు. భట్టిప్రోలు ప్రాంతం చేనేత పరిశ్రమకు పేరు గాంచింది. చేనేత వస్త్రాలు తయారు చేసి విక్రయిస్తుంటారు. భట్టిప్రోలు మండల కేంద్రంలోని అద్దేపల్లి గ్రామం చీరలకు ప్రసిద్ధి గాంచింది. ఇక్కడ తయారు చేసిన చీరలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.

అమర్తలూరు...

అమర్తలూరు మండలంలోని గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రత్యేకత గాంచింది. ఇక్కడ శివరాత్రి తిరునాళ్ల ఘనంగా నిర్వహిస్తారు. ఉమ్మడి జిల్లాలోని నర్సారావుపేట కోటప్పకొండ తిరునాళ్ల, వేమూరు నియోజకవర్గంలోని అమర్తలూరు మండలంలోని బాల కోటేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

చుండూరు..

చుండూరు మండలం నిమ్మ పంటల సాగుకు ప్రత్యేకత గాంచింది. మండలంలోని రైతులు ఎక్కువ భాగం నిమ్మ పంటలు సాగు చేస్తారు. తెనాలి మార్కెట్ యార్డులో నిమ్మ కాయల మార్కెట్ ఉండటం వల్ల రైతులంతా నిమ్మకాయలు మార్కెట్‌కు పంపిస్తారు. యార్డులో నిమ్మకాయలకు మంచి మార్కెట్ ఉండటం వల్ల రైతులు ఎక్కువగా నిమ్మ పంటలు వైపు మొగ్గ చూపుతున్నారు.

వేమూరు నియోజక వర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ. కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	40,291	రూ. 165 కోట్లు
జగనన్న అమ్మ ఒడి	1600	22,40
వైఎస్సార్ చేయూత	1500	27, 000
వైఎస్సార్ ఆసరా	500	53. 00
వైఎస్సార్ రైతు భరోసా	3000	40,500
ఇంటి నిర్మాణానికి (నేరుగా చెల్లింపు)	1000	1,800
వైఎస్సార్ సున్నా వడ్డీ	10,750	25.03
వైఎస్సార్ కాపు నేస్తం	1000	15 కోట్లు
ఉచిత పంటల బీమా	72.554	5.34 కోట్లు
జగనన్న విద్యా దీవెన	6548	261.9 కోట్లు
జగనన్న వసతి దీవెన	5000	100 కోట్లు
వైఎస్సార్ నేతనన్న నేస్తం	700	16.8 లక్షలు
వైఎస్సార్ ఈ బీ సీ నేస్తం	2500	112.5 కోట్లు
వైఎస్సార్ బీమా	180	240.0 కోట్లు
రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ	22,120	132.7 కోట్లు
వైఎస్సార్ వాహన మిత్ర	600	6 లక్షలు
సున్నా వడ్డీ పంట రుణాలు	4500	12.42 కోట్లు
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు	3000	30.0 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	250	150.0 కోట్లు
అగ్రి గోల్డ్	320	7.97 లక్షలు
వైఎస్సార్ లా నేస్తం	10	6 లక్షలు
వైఎస్సార్ కల్యాణ మస్తు షాదీ తోఫా	100	11.2 కోట్లు
అర్చకులు	100	5 లక్షలు
ఇమాంలు	50	2. 50 లక్షలు
పాస్టర్లు సాయం	25	2 .50 లక్షలు
నాన్ డీ బీ టీ పథకాల లబ్ధి		
జగనన్న తోడు	5000	3 .49 కోట్లు
జగనన్న గోరు ముద్ద	8000	10.4 కోట్లు
జగనన్న విద్యా కానుక	25911	20 కోట్లు
ఇళ్ల స్థలాలు (భూసేకరణ పరిహారం చెల్లింపు)	400	
మొత్తం		12.0 కోట్లు

క్లుప్తంగా

రేపు యాజలి పుట్టలమ్మ అమ్మవారి తిరునాళ్ల



కర్లపాలెం: కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధి చెందిన యాజలి గ్రామ దేవత శ్రీ పుట్టలమ్మ అమ్మవారి కొలుపులు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి తిరునాళ్ల ఈ నెల 5న ఆదివారం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పుట్టలమ్మ అమ్మవారి తిరునాళ్లలో భాగంగా ఈనెల 5న జరిగే శిడిమాను ఉత్సవాన్ని తిలకించేందుకు జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. శుక్రవారం రాత్రి అమ్మవారికి మల్లెపూలతో విశేష పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు.6న గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారు. 7న మలికొలుపులు నిర్వహించటంతో కొలుపులు ముగుస్తాయి.

ప్రశాంత ఎన్నికల నిర్వహణపై దృష్టి



బాపట్లటౌన్: ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాలతో జిల్లాలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. చెడు నడతగల వ్యక్తులు, పాత నేరస్థులు, రౌడీ షీటర్ల గృహాలను సందర్శించి ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందనే భరోసా కల్పించడానికి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ అధికారులు కవాతు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల వేళ చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే డయల్ 100, 112 (లేదా) బాపట్ల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు సమాచారం అందించాలన్నారు.

జూనియర్ కళాశాలలుగా జెడ్పీ పాఠశాలలు

- ఆరు జెడ్పీ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభం
- విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ చేపడుతున్న సంస్కరణలపై సర్వత్రా హర్షాతిరేకాలు

భట్టిప్రోలు: ఇంటర్ విద్య కోసం విద్యార్థులు ఇబ్బందులు ఉండేందుకు హైస్కూల్ ప్లస్‌ను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రారంభించింది. కో-ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా బాలికల కోసం కళాశాల ప్రత్యేకంగా ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు రెండు నెలల క్రితమే ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రతి మండలంలోను రెండు ఇంటర్మీడియట్ కళాశాలలు ఉండాలని పాఠశాల విద్యా సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. రెండింటిలో ఒకటి బాలికల కోసం ప్రత్యేకంగానూ, మరొకటి సహ విద్య (కో-ఎడ్యుకేషన్) ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి ఇంటర్మీడియట్ విద్య అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేమూరు నియోజకవర్గంలో 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు ఈ విద్యా సంవత్సరం (2024-2025) నుంచి అందుబాటులోకి వచ్చాయి.


జూనియర్ కళాశాలగా మారిన ఐలవరం జెడ్పీ ఉన్నత పాఠశాల

ఎంపిక చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. చుండూరు మండలం యడ్లపల్లి, వేమూరు మండలం పెరవలి, భట్టిప్రోలు మండలం ఐలవరం, జెడ్పీ హైస్కూల్స్‌లో కో-ఎడ్యుకేషన్, భట్టిప్రోలు మండలం వెల్లటూరు, కొల్లూరు, అమృతలూరు జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో బాలికల జూనియర్ కళాశాలల నిర్వాహణకు అధికారులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. కేవలం ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే విద్యా బోధన ఉంటుంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులకు శ్రీకారం చుట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులతో కమిటీ సమావేశాలు నిర్వహించడం కూడా జరిగింది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం సన్నాహాలు చేశారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే చోట విద్యను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వపరమైన విద్యా సంస్థలు తక్కువగా ఉండటంతో కళాశాల విద్యలో ప్రైవేట్ విద్యా సంస్థలదే పైచేయిగా ఉంది.

నాణ్యతతో బోధన

కొత్తగా ఏర్పాటయ్యే ఈ కళాశాలలకు బోధకుల కోసం ఆయా పాఠశాలల్లో పీజీ అర్హతలు కలిగిన ఉపాధ్యాయులను గుర్తించి వారితో విద్యా బోధన చేయించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐఎఫ్‌పీల ద్వారా ఆధునిక పద్ధతుల్లో బోధనకు చర్యలు తీసుకున్నారు. అదనపు అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల వివరాలను అధికారులు సేకరించడం జరిగింది. వీరితో పాటు వర్క్‌లోడ్ లేని జూనియర్ కళాశాలల నుంచి రెగ్యులర్ అధ్యాపకులతో పాటు ఒప్పంద అధ్యాపకులు, అతిథి అధ్యాపకులను సర్దుబాటు చేసుకుని ఉన్నత పాఠశాలల్లో ఇంటర్ బోధన చేసేలా కార్యాచరణ జరిగిందని ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి. ప్రవేశాలన్నీ మ్యానువల్‌గానే నిర్వహించనున్నారు. విద్యార్థులు పది ఉత్తీర్ణులైనట్లు మార్క్స్ మెమో, రిజర్వేషన్ కలిగిన విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రం తీసుకువెళితే వారికి ఇంటర్ ప్రవేశం లభిస్తుంది. గరిష్టంగా 80 మందిని చేర్చుకోవచ్చు. ఆ తరువాత అదనపు సెక్షన్ పొందాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వైభవంగా షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

చెరుకుపల్లి: చెరుకుపల్లి వీరరాఘవపేటలో వేంచేసియున్న షిర్డీసాయి ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి బుధవారం నుంచి శుక్రవారం వరకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించారు. శుక్రవారం ఉదయం లక్ష మల్లె పూలతో బాబాకు పూలాభిషేకం గావించారు. ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మల్లెల కృష్ణమూర్తి, శ్రీ షిర్డీసాయి సేవా సమితి సభ్యులు రావూరి ఆంజనేయులు, దివి రాంబాబు, మారిశెట్టి జ్ఞాన మణికుమార్, అన్నం మదన్‌మోహన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.


బాబా చిత్రపటం వద్ద లక్ష మల్లెలతో అర్చిస్తున్న వేద పండితులు

గడ్డి వాము దగ్ధం

కొల్లూరు : వరిగడ్డి వాముకు నిప్పు అంటుకుని దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని అనంతవరంకు చెందిన అంబటి శామ్యూల్ పశుగ్రాసం కోసం 5 ఎకరాల గడ్డి వామును నిల్వ చేసుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో స్థానికంగా ఉండే చిన్నారులు గడ్డి వాము సమీపంలో ఆడుకుంటూ నిప్పు అంటించడంతో గాలి వాటానికి నిప్పు రవ్వలు ఎగసి పడి వరిగడ్డి వాముపై పడ్డాయి. సమీపంలోనే ఉన్న స్థానికులు గమనించి రాజుకుంటున్న మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. స్థానికులు తెనాలి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక వాహనం సాయంతో చుట్టు పక్కల ప్రాంతాలకు మంటలు విస్తరించకుండా అదుపు చేశారు. సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.


మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాహనాల తనిఖీలు

పట్నంబజారు: ఎన్నికల ప్రక్రియలో భాగంగా గుంటూరు జిల్లాలో రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం గుంటూరు బుడంపాడు బైపాస్, నల్లచెరువు, పొన్నూరు రోడ్డు ప్రాంతాల్లో ఆర్టీఓలు ఎం.గోపాల్, ప్రసాద్, ఎంవీఐలు రాఘవరావు, అనిల్‌కుమార్, మల్లేశ్వరి, సంధ్య, సౌజన్యలతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డీటీసీ షేక్ కరీం మాట్లాడుతూ వాహనాల తనిఖీలు నిత్యం కొనసాగుతాయని తెలిపారు.

వేసవి శిక్షణతో సృజనాత్మక నైపుణ్యాలకు పదును

గుంటూరు ఎడ్యుకేషన్: బాలల్లో దాగిన సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెట్టేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయని హైదరాబాద్‌కు చెందిన లిటిల్ ఎడ్యు ఎంటర్‌ప్రైజెస్ సీఈఓ రమణకుమార్ పేర్కొన్నారు. అరండల్‌పేట ఆరోలైనులోని హిందూ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం లిటిష్ ఎడ్యు సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించారు.

ఈసందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా లిటిష్ సంస్థ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసేందుకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న విధంగా గుంటూరు నగరంలోని చిన్నారుల కోసం హిందూ పబ్లిక్ స్కూల్లో ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హిందూ ప్రాథమికోన్నత పాఠశాల కార్యదర్శి రామకృష్ణ పరమహంస మాట్లాడుతూ చిన్నారుల్లో ఆహ్లాదాన్ని పంచేందుకు డ్యాన్స్, ఏరోబిక్స్, వేద గణితం, చిత్రకళతో పాటు చిన్నారులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు వివిధ అంశాల్లో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


పేటేరులో ప్రచారం నిర్వహిస్తున్న, స్థానిక నాయకులు


రాజుకాల్వ గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న స్థానిక నాయకులు

రేపల్లె రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచికి తోడుగా ప్రజలు నిలిచి అఖండ మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించి మరోమారు జగనన్న ప్రభుత్వాన్ని నెలకొల్పేవిధంగా అండగా నిలవాలని కోరుతున్నారు. రాజుకాల్వలో సర్పంచ్ తలశిల శ్రీనివాసరావు, తుమ్మల పంచాయతీలో వైఎస్సార్ సీపీ నాయకులు గరికపాటి భానుకోటి, పేటేరు గ్రామంలో పార్టీ గ్రామ ఇన్‌చార్జ్ కనపర్తి రవికిరణ్, అరవపల్లి పంచాయతీలో సర్పంచ్ లోయా బాబూ నాంచారయ్యల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం ముమ్మరంగా చేశారు. రానున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఉద్యోగాలకు 30 మంది ఎంపిక

గుంటూరు ఎడ్యుకేషన్: అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన గ్లాండ్ ఫార్మా సంస్థ నిర్వహించిన పూల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో బీ ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. గ్లాండ్ ఫార్మా హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ కె. శాంతి కిరణ సారథ్యంలో ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ కంట్రోల్ ఎస్యూరెన్స్ ట్రెనీ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్ష, ఇంటర్వ్యూల్లో పాల్గొన్న 90 మంది విద్యార్థుల్లో 30 మందిని ఎంపిక చేశారని పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డి. బ్రహ్మ శ్రీనివాస రావు, ఓఎస్డీ డాక్టర్ పి.సీతారామయ్య అభినందించారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి

భట్టిప్రోలు: ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటక్షన్ సొసైటీ (ఏపీఎస్సీఆర్పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్‌గా భట్టిప్రోలు మండలం పెసర్లంకకు చెందిన యన్నం సురేష్‌ను నియమిస్తూ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ నియామకపు పత్రాలను అందజేశారు. శుక్రవారం విజయవాడలోని ఏపీఎస్సీఆర్పీఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నియామకపు పత్రాన్ని సురేష్‌కు అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై.చంద్రబాబు, కె.రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు